

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 300 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 02, అక్టోబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# శాంతియుత మార్గానికి సమన్వయకర్త !







- సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు
- వ్యక్తిగత సేవలతో జాతిపితగా గుర్తింపు పొందారు
- దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించారు
- 2 అక్టోబర్ 1869లో గుజరాత్ లోని పోరుబందర్‌లో జన్మించారు
- లండన్ లో న్యాయవాద విద్యాభ్యాసాన్ని పొందారు
- 1893లో దక్షిణాఫ్రికాకు వెళ్లారు
- దక్షిణాఫ్రికాలో నల్లజాతీయుల తరపున "సత్యాగ్రహం " అనే ఉద్యమాన్ని స్థాపించి పోరాడారు
- తెల్లజాతీయులకు వ్యతిరేకంగా పోరాడి జాతి వివక్షపై విజయం సాధించారు
- 1915లో ఇండియాకు తిరిగి వచ్చారు
- భారతదేశంలో అహింస ఉద్యమానికి ఊపిరి పోసింది గాంధీజీనే
- జాతి వివక్షపై నిక్కార్సుగా నిలబడి పోరాడారు
- ఆయన జన్మదినాన్ని ప్రపంచ అహింస దినోత్సవంగా జరుపుకుంటారు
- డాక్టర్ బరిగెల శివ





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

సత్యం, అహింస మార్గాలను ఆయుధాలుగా చేసుకుని భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని డాక్టర్ బరిగెల శివ అన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆయన గాంధీజీ జీవిత విశేషాలను, ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేశారు. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించిన గాంధీజీ లండన్‌లో న్యాయ విద్యను అభ్యసించారు. 1893లో దక్షిణాఫ్రికాకు వెళ్లి అక్కడ జాతి వివక్షకు వ్యతిరేకంగా సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1915 లో భారత్‌కు తిరిగి వచ్చిన అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించారు. సహాయ నిరాకరణ ఉద్యమం, స్వదేశీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. అహింసా సిద్ధాంతంతో ప్రజలను ఏకం చేసిన గాంధీజీ ప్రపంచవ్యాప్తంగా శాంతి మార్గానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను, దేశ సేవా భావాన్ని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

## రాజకీయ నాయకుల ఆస్తులపై మాటల యుద్ధం..

ఓటరు చూపు జవాబుదారీతనంపైనే
కేటీఆర్, రేవంత్‌రెడ్డి మధ్య ఆస్తులు, వ్యాపారాలపై ఆరోపణలు-ప్రత్యారోపణలు
అఫిడవిట్లు, పత్రాల ఆధారంగా నిజాలు తేలాలని అభిప్రాయాలు
ప్రజా జీవితంలో పారదర్శకతపై సామాన్యుల ప్రశ్నలు
రాజకీయ నాయకుల సంపద పెరుగుదలపై చర్చ
అధికారం కంటే జవాబుదారీతనమే ముఖ్యమంటున్న ఓటరు

3



## విద్యార్థుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

అభద్రతభావంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు
ఆర్ఎస్ఎస్ సమావేశానికి వ్యతిరేకంగా 11 మంది విద్యార్థుల అరెస్టు
అరెస్టును నిరసిస్తూ ఈఎఫ్ఎల్‌యూ క్యాంపస్‌లో విద్యార్థుల శాంతియుత సమావేశం
విద్యార్థులను రెచ్చగొట్టడం ఎవరికి మంచిది కాదు
వంద సంవత్సరాల సంస్థకు రిజిస్ట్రేషన్ ఉండదా
విద్యార్థుల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదు
దేశం అట్టోడుగుతున్న మేధావులపై కుట్రలు తప్పడం లేదు
తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న ఆర్ఎస్ఎస్
యువతను సర్వనాశనం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమా



2



5

## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ సవాల్
రెండు కుటుంబాల ఆస్తులపై విచారణ జరపాలని డిమాండ్
సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరిన కేటీఆర్
తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమన్న కేటీఆర్
ప్రభుత్వ హామీల అమలుపై ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం

## అధికారి లోపం అంతు చిక్కని నష్టం

- పని నిర్వాహణలో ఫలితం ఎక్కడ
- హసన్‌పర్తి ఎమ్మార్వో కార్యాలయంలో ఆరోపణల కలకలం..
- ప్రజల గోడు వినేదెవరు?
- వసూళ్ల ఆరోపణలు.. సమయపాలనపై ఫిర్యాదులు.. ప్రైవేట్ సిబ్బంది జోక్యంపై ప్రశ్నలు
- లాగిన్‌లోని ఫైళ్లు ఎక్కడ? ఎలా రిజెక్ట్ అయ్యాయి? సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్
- ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ? జిల్లా కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి
- వసూళ్ల దందాకు వంత పాట ఇంకెంతకాలం
- సమయపాలన అస్సలు పాటించని ఎమ్మార్వో..
- ప్రైవేట్ సిబ్బంది హవతో ఎమ్మార్వో ప్రధాన లాగిన్ కార్యక్రమాలు
- హసన్పర్తి ఎమ్మార్వో పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ
- పేదలను రైతులను వేధించడమే ఎమ్మార్వో హక్క
- సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న ప్రజలు
- ఎమ్మార్గో సమయపాలన లోపంతో విసిగిపోతున్న రైతులు ప్రజలు రైతులు ప్రజలు
- పై అధికారుల ఉన్నతమైన భావాలను చెడగొడుతున్న ఎమ్మార్వో
- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న స్పందించని ప్రజాప్రతినిధులు
- ఎమ్మార్వో లాగిన్ లోనికి వచ్చిన అప్లికేషన్లపై సమగ్ర విచారణ చేపట్టాల్సిందే
- హసన్పర్తి మండల ప్రజల రక్షణ కోసం జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజల విజ్ఞప్తి
- ఎమ్మార్వో కార్యాలయంలో రహస్యంగా పైసల దందా నడుపుతున్న వ్యక్తులను పసిగట్టి శిక్షించాలి
- ఫైళ్ళ సెటిల్మెంటులో బ్రోకర్ల దందాపై కఠినంగా వ్యవహరించాలి
- ఎమ్మార్వో తీరు పట్ల పూర్తిగా నిరుత్సాహంలో ఉన్న ప్రజలు
- ఎమ్మార్వో పూజారి కిరణ్ కుమార్ వేధింపులతో ప్రజలను బ్రతికిస్తారా ప్రాణాలు పోయేలా చేస్తారా..

4



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

## అధిక శబ్దం చేసే సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

### 350 మార్పు చేసిన సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో ధ్వంసం



**వరంగల్, అక్టోబర్ 1 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

శబ్ద కాలుష్యానికి కారణమవుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనాల మార్పు చేసిన సైలెన్సర్లపై వరంగల్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. వాహన కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి అధిక శబ్దం వచ్చేలా వినియోగిస్తున్న సైలెన్సర్లను తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకుని, సుమారు 350 సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది గురువారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సర్కిల్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నగరంలో వాహనాల తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన, అధిక శబ్దాన్ని వెలువరించే సైలెన్సర్లను గుర్తించి పోలీసులు తొలగించి స్వాధీనం చేసుకున్నారు. ఇలా స్వాధీనం చేసుకున్న సుమారు 350 మార్పు చేసిన సైలెన్సర్లను పోచమ్మ మైదాన్ సర్కిల్ వద్ద రోడ్డు రోలర్ సహాయంతో పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు మాట్లాడుతూ, వాహనాల సైలెన్సర్లను మార్చి అధిక శబ్దం వచ్చేలా వినియోగించడం వల్ల నగరంలో శబ్ద కాలుష్యం పెరగడంతో పాటు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు అధిక శబ్దం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. వాహనదారులు తమ వాహనాల్లో కంపెనీ అమర్చిన ఒరిజినల్ సైలెన్సర్లనే ఉపయోగించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను మార్చి అధిక శబ్దం వచ్చేలా చేసే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్లు సుజాత తదితర ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ రామ్ నరసింహ గౌడ్‌ను ప్రకటించాలి

### బీఆర్ఎస్ అధిష్ఠానానికి తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయి కుమార్ సూర్యావంశీ విజ్ఞప్తి

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

రాబోయే ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తరఫున డాక్టర్ వీరమళ్ల రామ్ నరసింహ గౌడ్‌ను అభ్యర్థిగా పరిశీలించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయి కుమార్ సూర్యావంశీ బీఆర్ఎస్ అధిష్ఠానాన్ని కోరారు. ప్రజా సేవను జీవిత ధ్యేయంగా చేసుకొని నిరంతరం ప్రజల్లో ఉంటూ, పట్టణాలతో పాటు మారుమూల గ్రామాల్లోని ప్రజల సమస్యలపై స్పందించే నాయకుడిగా డాక్టర్ రామ్ నరసింహ గౌడ్‌కు గుర్తింపు ఉందని సాయి కుమార్ సూర్యావంశీ పేర్కొన్నారు. డాక్టర్ రామ్ నరసింహ గౌడ్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగస్వామిగా ఉన్నారని, ఉన్నత విద్యావంతుడిగా, న్యాయవాదిగా, ఉస్మానియా విశ్వవిద్యాలయంతో అనుబంధం కలిగిన వ్యక్తిగా పనిచేశారని తెలిపారు. బీఆర్ఎస్వీతో పాటు పార్టీ కార్యక్రమాల్లోనూ ఆయన కీలకంగా పనిచేశారని పేర్కొన్నారు. గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయనకు సంబంధించిన ఇటీవలి పత్రికా కథనాల్లో కూడా బీఆర్ఎస్ నాయకుడిగా, తెలంగాణ ఉద్యమ నాయకుడిగా మరియు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా ప్రస్తావన ఉంది.



**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర**

2001లో తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంతో టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగిన నాటి నుంచి తెలంగాణ ఉద్యమ కార్యక్రమాల్లో డాక్టర్ రామ్ నరసింహ గౌడ్ భాగస్వామ్యమయ్యారని సాయి కుమార్ సూర్యావంశీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన వివిధ కార్యాచరణల్లో ఆయన పాల్గొన్నారని పేర్కొన్నారు. 2009లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులను సమన్వయం చేయడంలోనూ, తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు జరిగిన కార్యక్రమాల్లోనూ ఆయన పాత్ర ఉందని తెలిపారు.

**ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకుడు**

ప్రస్తుత ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ తరఫున డాక్టర్ రామ్ నరసింహ గౌడ్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని సాయి కుమార్ సూర్యావంశీ పేర్కొన్నారు. హైడ్రా, మూసీ ప్రాజెక్టు, భూసంబంధిత అంశాలు, ఇతర ప్రజా సమస్యలపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నిస్తూ ప్రజల తరఫున మాట్లాడుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన, తెలంగాణ ఉద్యమ నేపథ్యం, న్యాయపరమైన పరిజ్ఞానం, ప్రజలతో నిరంతర సంబంధం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆయనను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పరిశీలించాలని కోరారు.

**బీఆర్ఎస్ అధిష్ఠానానికి విజ్ఞప్తి**

డాక్టర్ రామ్ నరసింహ గౌడ్‌ను అభ్యర్థిగా ఎంపిక చేసే అంశాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు,మాజీ మంత్రి హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితర పార్టీ ముఖ్య నాయకులు పరిశీలించాలని సాయి కుమార్ సూర్యావంశీ విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, తెలంగాణ ప్రయోజనాలపై సమర్థవంతంగా ప్రాతినిధ్యం వహించే వ్యక్తిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. – సాయి కుమార్ సూర్యావంశీ, రాష్ట్ర అధ్యక్షుడు,తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం.

# శాంతియుత మార్గానికి సమన్వయకర్త

**సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు**
**వ్యక్తిగత సేవలతో జాతిపితగా గుర్తింపు పొందారు**
**దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించారు**
**2 అక్టోబర్ 1869లో గుజరాత్ లోని పోరుబందర్‌లో జన్మించారు**
**లండన్ లో న్యాయవాద విద్యాభ్యాసాన్ని పొందారు**
**1893లో దక్షిణాఫ్రికాకు వెళ్లారు**
**దక్షిణాఫ్రికాలో నల్లజాతీయుల తరఫున "సత్యాగ్రహం " అనే ఉద్యమాన్ని స్థాపించి పోరాడారు**
**తెల్లజాతీయులకు వ్యతిరేకంగా పోరాడి జాతి వివక్షపై విజయం సాధించారు**
**1915లో ఇండియాకు తిరిగి వచ్చారు**
**భారతదేశంలో అహింస ఉద్యమానికి ఊపిరి పోసింది గాంధీజీనే**
**జాతి వివక్షపై నిక్కార్సుగా నిలబడి పోరాడారు**
**ఆయన జన్మదినాన్ని ప్రపంచ అహింస దినోత్సవంగా జరుపుకుంటారు**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో అహింస మార్గాన్ని ఎంచుకున్న మహనీయునిగా జాతిపిత మహాత్మా గాంధీ చరిత్రలో నిలిచిపోయారని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు. 1893 సంవత్సరంలో దక్షిణాఫ్రికా దేశానికి వెళ్లి న్యాయవాద వృత్తి కోర్సును పూర్తిచేసుకుని అక్కడే కొంతకాలం జీవించడం ద్వారా దక్షిణాఫ్రికా దేశంలో తెల్లజాతీయులు నల్లజాతీయులపై చూపిస్తున్న జాతి వివక్షతను చూసి తట్టుకోలేక అక్కడే సత్యాగ్రహం అనే ఉద్యమాన్ని స్థాపించి తెల్లజాతీయులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రపంచ దేశాలలో భారతదేశం తరఫున జాతి వివక్షత పై పోరాటం చేసిన ఉద్యమకారునిగా మొదటి స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. తదుపరి 1915 సంవత్సరంలో భారతదేశానికి వచ్చి స్వతంత్ర్య ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని అభివర్ణించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని స్థాపించి బ్రిటిష్ పాలకులకు భారతదేశ జాతీయత ఉద్యమం ఏ విధంగా ఉంటుందో చూపించారన్నారు. స్వదేశీ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం, 1930లో స్థాపించుకున్న దండి మార్చ్ క్విట్ ఇండియా ఉద్యమం వంటి బృహత్తర ఉద్యమాలను స్థాపించి భారత దేశంలో అహింస ఉద్యమ మార్గాన్ని స్థాపించడమే కాకుండా వాటి మార్గం గుండా బ్రిటిష్ పాలకులపై తీవ్రమైన ప్రభావం చూపించే విధంగా తను నిర్మించుకున్న ఉద్యమాల్లో పోరాడుతూ నిలబడినారని తెలిపారు. 2 అక్టోబర్ 1869న జన్మించిన మహాత్మా గాంధీ తన వ్యక్తిగత ఉద్యమాన్ని తన వ్యక్తిగత స్ఫూర్తిని దేశం పట్ల కనపర్చిన తీరును గుర్తించిన రవీంద్రనాథ్ ఠాగూర్ మహాత్మా గాంధీని "మహాత్మా"అని పిలుచుకుంటూ కితాబిచ్చినారని గుర్తుచేశారు. భారతదేశ స్వతంత్ర్య పోరాట సమయంలో భారతదేశంలో జాతి వివక్ష,కుల వివక్ష అంటరానితన వివక్షలు విపరీతంగా ఉండేవని వాటన్నిటిపై ఐక్యంగా పోరాడడంలో గాంధీజీ సఫలీకృతులు అయినారన్నారు. బ్రిటిష్ పాలకులు దేశ ప్రజలను పెడుతున్న ఇబ్బందులు తట్టుకోలేక దక్షిణాఫ్రికాలో తను చదువుకున్న న్యాయ వృత్తి కోర్సును కోర్సు ద్వారా నేర్చుకున్న పరిజ్ఞానాన్ని దేశ ప్రజల తరఫున పోరాటం చేసే ఉద్యమంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు సహకార మార్గంగా సత్యమార్గంలో న్యాయమార్గంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు బాటలు వేయగలిగినారని పేర్కొన్నారు.

**మాహాత్మ గాంధీ జీవిత ప్రభావం..**

జాతిపితగా పిలువబడే మహాత్మా గాంధీ వ్యక్తిగత జీవితంపై పలు అనుమానాలతో కూడిన భిన్నాభిప్రాయాల విమర్శలు వచ్చినప్పటికీ వాటిని అధిగమిస్తూనే భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో తన పాత్రను ఎక్కడ తగ్గకుండా ముందుకు సాగారని విమర్శకులకు తన అహింస ఉద్యమ మార్గం ద్వారానే సమాధానం చెప్పారని బ్రిటిష్ పాలకుల దాడికి తట్టుకోలేక విలవిలలాడుతున్న దేశ ప్రజలను శాంతియుత మార్గంలో ఐక్యపరచడానికి ఎనలేని కృషి చేశారని అభినందించారు. గాంధీజీ జీవితంలో అవమానాలతో పాటు,బ్రిటిష్ పాలకుల అణచివేతను స్వయంగా ఎదుర్కొన్నారని అదే సందర్భంలో ప్రజలతో మమేకం అవడంలో ఎక్కడ తగ్గలేదని వ్యక్తిగత దాడులను వ్యక్తిగత అడ్డంకులను వ్యక్తిగత అవమానాలను ఎదుర్కొంటూనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలియజేశారు. 30వ తారీకు జనవరి 1948లో న్యూఢిల్లీ ప్రార్థన సమావేశం మార్గం ద్వారా దేశ ప్రజల సమక్షంలో నాదురాం గాడ్సే చే హత్య గావించబడినాడని తెలిపారు.

**ప్రత్యక్ష విజయాలకు ప్రానం పోశారు..**




మహాత్మా గాంధీ ఏ ఉద్యమాన్ని తలపెట్టిన అందులో విజయం సాధించే తవరకు పోరాటాలు చేస్తూనే అట్టి విజయాలను దేశ ప్రజలకు అంకితం చేయగలిగినారని తెలిపారు. దేశ ప్రజలకు రావాల్సిన హక్కులను బ్రిటిష్ పాలకుల పాలనలోనే సాధించి పెట్టగల సమర్థవంతమైన ఉద్యమాలను కొనసాగించి వాటి విజయాలను దేశ ప్రజలకు అందించాలని అభినందించారు. దేశంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా లిక్కర్ షాపులు వైన్ షాపులు బ్రాందీ షాపులు దాబాలు మూసివేయబడడం గొప్ప చరిత్రగా భావించాలన్నారు. శాంతియుత మార్గానికి నిదర్శనంగా నిలిచిన ఆయన జన్మదిన దేశ ప్రజలందరూ గుర్తిస్తున్న సమయంలో గాంధీజీ సాధించిన విజయాలను ప్రతి ఒక్కరు గమనిస్తూ ఆస్వాదిస్తూ అనుసరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఏ దేశ ప్రజల కోసం అయితే శాంతియుత మార్గంతో కూడిన అహింస ఉద్యమాన్ని స్థాపించారో అదే దేశ ప్రజల సాక్షిగా ఢిల్లీ జంతర్ మంతర్ ప్రార్ధన స్థలం వైపు వెళు తున్న సందర్భంలో 30 జనవరి 1948న నాదూరం గాడ్సే అను వ్యక్తిచే ప్రజా సమక్షంలో అత్యగావించబడినాడని తెలియజేశారు.

**సముద్జీవుల పోరాటం..**

1936లో భారతదేశానికి భారత రాజ్యాంగం స్థాపన కోసం ప్రారంభమైన రచనలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రారంభిస్తూ ఉండగా దానిని పూర్తిస్థాయిలో అడ్డుపడి దానిని ముందుకు సాగకుండా అనేక రకాలుగా అవమానాలకు గురిచేసిన బ్రిటీష్ పాలకులకు సహాయంగా అడ్డుపడిన విధానంలో గాంధీజీ పాత్ర ఉందని అప్పటి బ్రిటిష్ పాలకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమాన పరుస్తున్న సందర్భంలో గాంధీజీ కనీసం మద్దతుగా నిల్వలేకపోయారని పెద్ద ఎత్తున వదంతులు రావడం బాధాకరమన్నారు. గాంధీజీ అహింస మార్గంతో బాబాసాహెబ్ అంబేద్కర్ సాంకేతిక మార్గంతో భారత దేశ భవిష్యత్తును నిర్మించగలిగారని స్వాతంత్ర్య పోరాటం ముందు జరిగినటువంటి ఉద్యమాలు భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడ్డాక పెద్దగా పట్టింపు లేకుండా పోయినప్పటికిని 1936లో రచనల రూపంలో స్థాపించబడిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950న చట్టం రూపంలో ఆమోదించబడి ఇప్పటికీ దేశాన్ని నడిపిస్తుందన్నది వాస్తవం అన్నారు. ఒకవైపు మహాత్మా గాంధీ మరోవైపు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశ ముఖచిత్రాన్ని స్థాపించడంలో విభిన్న కోణంలో ఉద్యమాలను ఎంచుకున్నప్పటికిని సాంకేతికపరమైన ఉద్యమంతో దేశ ప్రజలను బ్రిటీష్ పాలకులను అయత్త పరిచింది మాత్రం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఖచ్చితంగా చెప్పగలమన్నారు. గాంధీ సంపన్న కుటుంబానికి చెందినవాడైనందున అన్ని మార్గాల గుండా తను నిర్వహిస్తున్న ఉద్యమాలకు సహకారాన్ని పొందుకోగలిగారని దానికి భిన్నంగా అణగారిన వర్గానికి చెందిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని స్థాపించడం ద్వారా అనుకున్న స్థాయిలో కీర్తిప్రతిష్టలు పొందుకోలేకపోయినప్పటికిని ప్రపంచ దేశాలు గర్వించదగ్గ గ్రంథాన్ని రచించారని చరిత్ర మాత్రం నేటికి వెలుగొందుతూనే ఉందని కొనియాడారు.



**దేశ పరిస్థితి దిగజారిపోతుంది..**

నాటి పాలకులు నాటి ఉద్యమకారులు స్వాతంత్ర్య పోరాటంలో కనపరచిన నిజాయితీ నేటి ఉద్యమకారులు నేటి పాలకులు రవ్వంతైన పాటించకపోవడం విచారకరమన్నారు. అడుగడుగున ఉద్యమాలతో హోరెత్తించిన స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ఎంతటి ప్రాణాలకైతే తెగించారో అలాంటి ఉద్యమాలు భారతదేశంలో ఎక్కడ కనిపించలేకుండా పోయాయని చివరకు దేశాన్ని నాశనం చేయడం కోసం ప్రత్యక్ష స్వార్థాలు పరోక్ష రాజకీయ అధికారాలు క్షేత్రస్థాయిలో కొనసాగుతున్నాయని వాటిని దేశ ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. మేధావులు తలుచుకుంటే ఎంతటి పోరాటాలకైనా సిద్ధపడతారని తెలియజేయడానికి నాడు స్వాతంత్ర్య పోరాటంలో ఎడతెరిపి పోరాటం చేసిన మహాత్మా గాంధీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,బూర్గుల రామకృష్ణారావు, బాలగంగాధర్ తిలక్,మాడపాటి హనుమంతరావు,భగత్ సింగ్,మరెందరో ప్రాణత్యాగ ధనుల జీవితాలను త్యాగం చేసుకున్న విధానాలను జ్ఞాపకం చేసుకుంటూ నేడు విద్యార్థి మేధావులు ఉద్యమాలు చేస్తున్నారని నాటి బ్రిటిష్ పాలకుల పద్ధతులను నేటి దేశపాలకులు పాటించడంలో ఎక్కడ వెనకాడడం లేదని మొత్తం మీదుగా దేశంలో మరో సామాజిక స్వాతంత్ర్య పోరాటం జరుగుతుందని దేశ రక్షణలో విద్యార్థి మేధావులు ప్రాణాలను త్యాగం చేసుకుంటున్నారని గర్వపడ్డారు. జాతిపిత ఆశయాలను అక్టోబర్ సెకండ్ రోజున జ్ఞాపకం చేసుకుంటున్నా దేశ ప్రజలందరూ దేశాన్ని రక్షించుకోవడం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాడు స్వాతంత్ర్య పోరాటం ఉద్యమాలతోనే సాధించుకున్నామని నేడు భారతదేశ రక్షణ మరో యువతరం ఉద్యమాలతో సాధించుకోబోతున్నామని మనస్ఫూర్తిగా గర్వపడుతున్నామన్నారు.

# ప్రియురాలి మెడకు బైక్ గేర్ వైర్ బిగించి హత్య





**పెళ్లికి నిరాకరించిందనే కక్షతో ప్రియుడి ఘాతుకం.. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**కొత్తగూడెం(జై భీమ్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచలనం సృష్టించిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని హరిణి (18) హత్య కేసును పోలీసులు ఛేదించారు. తొలుత అనుమానాస్పద మృతిగా భావించిన ఈ ఘటన వెనుక ఆమె ప్రియుడు దేవరకొండ పవన్ కుమార్ ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. హరిణి మెడకు బైక్ గేర్ వైర్ బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగన్నపాలెంలో సెప్టెంబర్ 22న హరిణి బాత్‌రూమ్ వెనుక మృతిచెంది కనిపించింది. తొలుత పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే మృతదేహానికి నిర్వహించిన పోస్టుమార్టం నివేదికలో హరిణి మృతి హత్యగా నిర్ధారణ కావడంతో కేసు తీవ్రత మారింది. మెడకు వైర్ బిగించడం వల్ల ఊపిరాడక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో పోలీసులు కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు వేగవంతం చేశారు. పోలీసుల విచారణలో హరిణి, దేవరకొండ పవన్ కుమార్ గత నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నట్లు వెల్లడైంది. ఇటీవల ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు. పవన్ కుమార్ పెళ్లి ప్రస్తావన తీసుకురాగా హరిణి పెళ్లికి నిరాకరించినట్లు దర్యాప్తులో తేలింది. తనను దూరం పెడుతోందన్న కక్షతో పవన్ కుమార్ ఆమెను హత్య చేయాలని పథకం వేసినట్లు పోలీసులు వెల్లడించారు. పథకం ప్రకారం హరిణి మెడకు బైక్ గేర్ వైర్ బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. హత్య అనంతరం నిందితుడు పవన్ కుమార్ అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గ్లామర్ బైక్ టీఎస్-28-జీ-9583, బైక్ గేర్ వైర్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఫోన్లలో ఒకటి మృతురాలు హరిణిదిగా పోలీసులు గుర్తించారు. నిందితుడు దేవరకొండ పవన్ కుమార్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు. ఈ కేసులో దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, నిందితుడికి చట్టప్రకారం తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# రాజకీయ నాయకుల ఆస్తులపై మాటల యుద్ధం..





**ఓటరు చూపు జవాబుదారీతనంపైనే**
**కేటీఆర్, రేవంత్‌రెడ్డి మధ్య ఆస్తులు, వ్యాపారాలపై ఆరోపణలు--ప్రత్యారోపణలు**
**అఫిడవిట్లు, పత్రాల ఆధారంగా నిజాలు తేలాలని అభిప్రాయాలు**
**ప్రజా జీవితంలో పారదర్శకతపై సామాన్యుల ప్రశ్నలు**
**రాజకీయ నాయకుల సంపద పెరుగుదలపై చర్చ**
**అధికారం కంటే జవాబుదారీతనమే ముఖ్యమంటున్న ఓటరు**

**జై భీమ్ ప్రత్యేక కథనం డాక్టర్ బరిగెల శివ**

తెలంగాణ రాజకీయాల్లో రాజకీయ నాయకుల ఆస్తులు, వ్యాపారాలు, సంపదపై చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల సభలో కేటీఆర్, కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన ఆస్తులు, హోటళ్లపై ఆరోపణలు చేయగా, కేటీఆర్ వాటిపై స్పందిస్తూ తన వ్యాపార వివరాలను బహిరంగంగా వెల్లడించారు. ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి ఆధారాలు, చట్టపరమైన నిర్ధారణలు ప్రజల ముందుకు రావాల్సి ఉంది. కేటీఆర్ తనకు హోటల్ వ్యాపారం ఉన్న విషయం కొత్త కాదని, ఎన్నికల అఫిడవిట్లలోనే తన ఆస్తులు, వ్యాపార వివరాలను వెల్లడించినట్లు తెలిపారు. అమెరికాలో పనిచేసి సంపాదించిన ఆదాయంతో 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని, అది ప్రస్తుతం విస్తరించిందని పేర్కొన్నారు. వ్యాపారం నిర్వహించడం తప్పు కాదని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైటెక్ సిటీ పరిసరాల్లోని హోటళ్లు, ఇతర ఆస్తుల యాజమాన్యం, వాటి విలువకు సంబంధించి ప్రశ్నలు లేవనెత్తారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ చేశారు. దీనికి స్పందించిన కేటీఆర్ తన కుటుంబంతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని కోరారు. ఆరోపణలు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సామాన్య ఓటర్లలో రాజకీయ నాయకుల ఆస్తులపై చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి స్థాయి నాయకుల ఆస్తులు ఎలా పెరుగుతున్నాయి? వాటి ఆదాయ వనరులు ఏమిటి? రాజకీయాల్లోకి రాకముందు, వచ్చిన తర్వాత ఆస్తుల్లో వచ్చిన మార్పులకు కారణాలు ఏమిటి? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నాయకుల సంపదపై వచ్చే ఆరోపణలు కేవలం మాటలకే పరిమితం కాకుండా అఫిడవిట్లు, అధికారిక పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు, ఆదాయపు పన్ను రికార్డులు, చట్టబద్ధమైన విచారణల ఆధారంగా తేలాల్సిన అంశంగా మారింది. ఎన్నికల సమయంలో ఓటరు తన ఓటుతో నాయకులను ఎన్నుకుంటాడు. అయితే ఎన్నికల తర్వాత ఉపాధి, విద్య, వైద్యం, ఇల్లు, ధరలు, రైతు సమస్యలు వంటి తన జీవితానికి సంబంధించిన అంశాలపై ప్రజలు ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. రాజకీయ నాయకుల మధ్య ఆస్తులు, వ్యాపారాలపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రజలు తమ జీవితాల్లో మార్పులు, అభివృద్ధి, పాలనలో పారదర్శకతపై సమాధానాలు కోరుతున్నారు. ఆస్తులు, ఆదాయ వనరులపై రాజకీయ నాయకులు స్పష్టమైన వివరాలు ప్రజల ముందుంచడం ద్వారా విశ్వసనీయత పెరుగుతుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆరోపణలు ఏ వైపు నుంచి వచ్చినా వాటికి ఆధారాలు, చట్టపరమైన ప్రక్రియల ద్వారా సమాధానం లభించాల్సిన అవసరం ఉందనే చర్చ కొనసాగుతోంది.

# మృతుడి కుటుంబానికి మోహన్ గౌడ్ పరామర్శ

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండలంలోని పంతిని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జన్ను భాస్కర్ అడ్వొకేట్ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ భౌతికదేహాన్ని సందర్శించి పూలమాల వేసి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట కక్కిరాలపల్లి,రాంనగర్ సర్పంచ్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యకర సాంబయ్య, పంతిని గ్రామపార్టీ అధ్యక్షుడు బండి మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకర శ్రీనివాస్,చిర్ర శ్రీధర్ పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ నేపథ్యం.. ఏడుగురు సోదరులు,ఒక సోదరి

**వ్యవసాయ కుటుంబం నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి వరకు.. వివిధ రంగాల్లో రేవంత్ కుటుంబ సభ్యులు**



**జై భీమ్ ప్రత్యేక కథనం డాక్టర్ బరిగెల శివ**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుటుంబ నేపథ్యం ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో ఆసక్తిని కలిగించే అంశంగా ఉంది. 1969 నవంబర్ 8న కొండారెడ్డిపల్లిలో నర్సింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులకు జన్మించిన రేవంత్ రెడ్డి ఏడుగురు సోదరులు, ఒక సోదరి ఉన్న కుటుంబంలో నాలుగో సంతానం అని ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది.

**కుటుంబంలో వివిధ రంగాల్లో సోదరులు**

2023 ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో ఉండగా, ఆయన సోదరులు కూడా కొడంగల్, కామారెడ్డి ప్రాంతాల్లో వివిధ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు అప్పటి మీడియా కథనాలు వెల్లడించాయి. తిరుపతి రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో రాజకీయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు కథనాలు పేర్కొన్నాయి. జగదీశ్వర్ రెడ్డి అమెరికాలో వ్యాపార కార్యకలాపాలతో ఉన్నట్లు, కుటుంబంలోని మరికొందరు సోదరులు వ్యాపార రంగంలో ఉన్నట్లు వివిధ నివేదికలు వెల్లడించాయి. కొన్ని తెలుగు మీడియా కథనాలు కుటుంబంలోని ఇతర సభ్యులు గతంలో స్థానిక సంస్థల పదవుల్లో, పోలీసు శాఖలో పనిచేసినట్లు కూడా పేర్కొన్నాయి. అయితే ఇలాంటి వివరాలకు అన్ని సందర్భాల్లో సమాన స్థాయిలో స్వతంత్ర ధృవీకరణ అందుబాటులో లేకపోవడంతో, వాటిని సంబంధిత మీడియా కథనాలుగా మాత్రమే పరిగణించాల్సి ఉంటుంది.

**వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయ శిఖరాలకు**

రేవంత్ రెడ్డి కుటుంబానికి రాజకీయ వారసత్వం లేదని ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. విద్యార్థి దశ నుంచి ప్రజా జీవితంపై ఆసక్తి పెంచుకున్న రేవంత్ రెడ్డి అనంతరం వ్యాపారం, రియల్ ఎస్టేట్, రాజకీయ రంగాల్లో తన ప్రస్థానాన్ని కొనసాగించారు. 2006లో స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన ఆయన, ఆ తర్వాత ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా ఎదిగి చివరకు తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

**కుటుంబం.. రాజకీయ ప్రస్థానం.. ఆసక్తికరమైన ప్రయాణం**

ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రేవంత్ రెడ్డి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదగడం, ఆయన కుటుంబంలోని సభ్యులు వివిధ రంగాల్లో కొనసాగడం తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేకంగా చర్చకు వచ్చే అంశంగా నిలిచింది.

# జయశ్రీ గోడు ప్రభుత్వానికి పట్టదా?

**అత్తపై చర్యలు తీసుకోవాలి.. జయశ్రీ, ఆమె కుమార్తెకు వెంటనే విముక్తి కల్పించాలి**
**సీపీ, కలెక్టర్, ఎమ్మెల్యేలు స్పందించాలి: ప్రజా సంఘాల నేతలు**





**హన్మకొండ, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ నగరంలోని 52వ డివిజన్‌కు చెందిన గూడూరు జయశ్రీను ఆమె అత్త మీరాబాయి అక్రమంగా ఇంట్లో బంధించారని ఆరోపిస్తూ, పది రోజులు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడంపై ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర మహిళా కన్వీనర్ మాస్ సావిత్రి, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు అరుణ, మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ.. జయశ్రీను ఆమె అత్త మీరాబాయి ఇంట్లో బంధించి పది రోజులు గడుస్తున్నా ఎందుకు విముక్తి కల్పించడం లేదని ప్రశ్నించారు. జయశ్రీతో పాటు ఆమె కుమార్తె తేజస్వినికి కూడా వెంటనే విముక్తి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జయశ్రీని బంధించినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై వరంగల్ పోలీస్ కమిషనర్, హనుమకొండ జిల్లా కలెక్టర్, సంబంధిత ఎమ్మెల్యేలు వెంటనే దృష్టి సారించి బాధి తులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తాటికొండ సద్గుణ, మాజీ ఎంపీటీసీ దురిశెట్టి వెంకటలక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు మోటపోతుల అభిజిత్, ఇనుముల ఎలిషా, గూడూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# విద్యార్థుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**అభద్రతభావంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు**
**ఆర్ఎస్ఎస్ సమావేశానికి వ్యతిరేకంగా 11 మంది విద్యార్థుల అరెస్టు**
**అరెస్టును నిరసిస్తూ ఈఎఫ్ఎల్‌యూ క్యాంపస్‌లో విద్యార్థుల శాంతియుత సమావేశం**
**విద్యార్థులను రెచ్చగొట్టడం ఎవరికి మంచిది కాదు**
**వంద సంవత్సరాల సంస్థకు రిజిస్ట్రేషన్ ఉండదా**
**విద్యార్థుల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదు**
**దేశం అట్టోడుగుతున్న మేధావులపై కుట్రలు తప్పడం లేదు**
**తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న ఆర్ఎస్ఎస్**
**యువతను సర్వనాశనం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమా**

హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-

విద్యార్థుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్న తెలంగాణ విద్యార్థి మేధావులు.బుధవారం హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఈఎఫ్ఎల్‌యూ)లో ఆర్ఎస్ఎస్ సమావేశం నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేసిన 11 మంది విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఈ ఘటనను నిరసిస్తూ యూనివర్సిటీ ప్రాంగణంలో పలువురు విద్యార్థులు శాంతియుతంగా సమావేశమై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి సంబంధించి క్యాంపస్‌లో ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ కొంతమంది విద్యార్థులు నిరసనకు ప్రయత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారని విద్యార్థి సంఘాలు పేర్కొన్నాయి. మొత్తం 11 మంది విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేశారని వారు ఆరోపించారు. విద్యార్థుల అరెస్టుల విషయం తెలియడంతో యూనివర్సిటీ క్యాంపస్‌లో మరింత మంది విద్యార్థులు ఒకచోట చేరారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, క్యాంపస్‌లో విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా సమావేశమయ్యారు. విద్యార్థులు తమ నిరసనను శాంతియుతంగా కొనసాగిస్తూ, యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమాల విషయంలో విద్యార్థుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. క్యాంపస్‌లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా అధికారులు, విద్యార్థులు సంయమనం పాటించాలని పలువురు కోరుతున్నారు. అయితే 11 మంది విద్యార్థుల అదుపులోకి తీసుకోవడంపై విద్యార్థి సంఘాలు చేస్తున్న 'అక్రమ అరెస్టులు' అనే ఆరోపణలపై అధికారికంగా పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పోలీసు, యూనివర్సిటీ అధికారుల వివరణ కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. ఈఎఫ్ఎల్‌యూ క్యాంపస్‌లో విద్యార్థుల శాంతియుత సమావేశంతో ప్రస్తుతం పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

# గుండె ఆరోగ్యం దిశగా మరో ముందడుగు: మెడికవర్ హాస్పిటల్స్ వారి ప్రత్యేక గుండె పరీక్షల ప్యాకేజీ

**ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా 6,500 విలువైన గుండె పరీక్ష కేవలం 999 కే**




బెంగళూరు జై భీమ్ న్యూస్ :

ప్రపంచ గుండె దినోత్సవంలో భాగంగా, గుండె ఆరోగ్యంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు బెంగళూరులోని మెడికవర్ హాస్పిటల్స్ ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా క్రమం తప్పని గుండె ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను చెప్పారు. ప్రపంచ గుండె దినోత్సవం 2026 సందర్భంగా చేపట్టిన ఈ ప్రపంచవ్యాప్త ప్రచారం, "ఒక్క అడుగు కూడా వదలవద్దు" అనే సందేశంతో, గుండె సంబంధిత వ్యాధుల లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, గుండె ఆరోగ్యం కోసం ముందుజాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి కర్ణాటక ప్రభుత్వ మాజీ మంత్రి, ముఖ్య అతిథిగా అరవింద్ లింబావళి హాజరయ్యారు.

**రూ:999కే సంపూర్ణ హృదయ పరీక్షల ప్యాకేజీ**

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా, మెడికవర్ హాస్పిటల్స్ ఒక ప్రత్యేక హృదయ పరీక్షల ప్యాకేజీని ప్రారంభించింది. దీని సాధారణ విలువ రూ:6,500 కాగా, ఇప్పుడు దానిని రూ: 999కే పొందవచ్చు.

ఈ ప్యాకేజీ వివరాలు : ఈసీజీ, 2డి ఎకో / టీఎంటీ, లిపిడ్ ప్రొఫైల్, క్రియేటినిన్, ఆర్‌బీఎస్ - రాండమ్ బ్లడ్ షుగర్, కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్, దీనికి అదనంగా, ఈ ప్రత్యేక హృదయ దినోత్సవ ఆఫర్ కింద, రూ 18000 నుండి 25000 వరకు విలువైన సీటీ కరోనరీ యాంజియోగ్రఫీని రూ 5,999కే అందిస్తున్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ 31 అక్టోబర్ 2026 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అరవింద్ లింబావళి మాట్లాడుతూ, గుండె ఆరోగ్యం కేవలం ఒక వ్యక్తి ఆరోగ్యానికే పరిమితం కాదని, అది మొత్తం కుటుంబం యొక్క ఆనందం మరియు శాంతితో ముడిపడి ఉందని అన్నారు. ఇటీవలి కాలంలో, యువతతో సహా అన్ని వయసుల వారు గుండె ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం. క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, మంచి ఆహారం, శారీరక శ్రమ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా గుండెను కాపాడుకోవచ్చు. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజలలో గుండె ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పిస్తుందని నేను ఆశిస్తున్నాను. నేను ఇప్పుడే మెడికవర్ హాస్పిటల్‌లో గుండె పరీక్ష చేయించుకున్నాను. మీరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. మెడికవర్ హాస్పిటల్ ద్వారా మహాదేవపుర ప్రజలకు రెండు అంబులెన్స్‌లను ఉచితంగా అందించడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో మరో మూడు ఉచిత అంబులెన్స్‌లను అందించనున్నట్లు ప్రకటించారని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, మెడికవర్ హాస్పిటల్ రీజినల్ డైరెక్టర్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ, గుండె సంబంధిత సమస్యలు తలెత్తిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే, వాటిని ప్రారంభంలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. నేటి జీవనశైలి, ఒత్తిడి, ఆహారం మరియు ఇతర ప్రమాద కారకాల కారణంగా ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ప్రారంభించిన ఈ ప్రత్యేక హృదయ పరీక్షా ప్యాకేజీ ద్వారా ప్రజలు తమ గుండె ఆరోగ్యాన్ని పరీక్షించుకునేలా ప్రోత్సహించడమే మా లక్ష్యం. 'నివారణ మరియు ముందస్తు గుర్తింపు' ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన గుండె దిశగా ఒక అడుగు వేయాలని ఆయన అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన నిపుణులైన వైద్యులు నాగ శ్రీనివాస్ మరియు డాక్టర్ మేజర్ జయప్రసాద్ మాట్లాడుతూ, ఛాతీ నొప్పి, ఆయాసం, తీవ్రమైన అలసట మరియు అసాధారణ హృదయ స్పందన రేటు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సరైన వైద్య సలహా తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

# అధికారి లోపం అంతు చిక్కని నష్టం

**పని నిర్వాహణలో ఫలితం ఎక్కడ**
**హసన్‌పర్తి ఎమ్మార్వో కార్యాలయంలో ఆరోపణల కలకలం..**
**ప్రజల గోడు వినేదెవరు?**
**వసూళ్ల ఆరోపణలు.. సమయపాలనపై ఫిర్యాదులు.. ప్రైవేట్ సిబ్బంది జోక్యంపై ప్రశ్నలు**
**లాగిన్‌లోని ఫైళ్లు ఎక్కడ? ఎలా రిజెక్ట్ అయ్యాయి?**
**సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్**
**ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ? జిల్లా కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి**
**వసూళ్ల దందాకు వంత పాట ఇంకెంతకాలం**
**సమయపాలన అస్సలు పాటించని ఎమ్మార్వో..**
**ప్రైవేట్ సిబ్బంది హవతో ఎమ్మార్వో ప్రధాన లాగిన్ కార్యక్రమాలు**
**హసన్పర్తి ఎమ్మార్వో పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ**
**పేదలను రైతులను వేధించడమే ఎమ్మార్వో హక్క**
**సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న ప్రజలు**
**ఎమ్మార్గో సమయపాలన లోపంతో విసిగిపోతున్న రైతులు ప్రజలు రైతులు ప్రజలు**
**పై అధికారుల ఉన్నతమైన భావాలను చెడగొడుతున్న ఎమ్మార్వో**
**ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న స్పందించని ప్రజాప్రతినిధులు**
**ఎమ్మార్వో లాగిన్ లోనికి వచ్చిన అప్లికేషన్లపై సమగ్ర విచారణ చేపట్టాల్సిందే**
**హసన్పర్తి మండల ప్రజల రక్షణ కోసం జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజల విజ్ఞప్తి**
**ఎమ్మార్వో కార్యాలయంలో రహస్యంగా పైసల దందా నడుపుతున్న వ్యక్తులను పసిగట్టి శిక్షించాలి**
**ఫైళ్ళ సెటిల్మెంటులో బ్రోకర్ల దందాపై కఠినంగా వ్యవహరించాలి**
**ఎమ్మార్వో తీరు పట్ల పూర్తిగా నిరుత్సాహంలో ఉన్న ప్రజలు**
**ఎమ్మార్వో పూజారి కిరణ్ కుమార్ వేధింపులతో ప్రజలను బ్రతికిస్తారా ప్రాణాలు పోయేలా చేస్తారా..**




హసన్‌పర్తి, 30 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

హసన్‌పర్తి మండల తహసీల్దార్ కార్యాలయ పనితీరుపై ప్రజలు, రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వస్తున్న ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, సమయపాలనపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు వాపోతున్నారు. భూ సమస్యలు, ధ్రువపత్రాలు, రెవెన్యూ దరఖాస్తులు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాన్ని ఆశ్రయించే పేదలు, రైతులు పదేపదే కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని చెబుతున్నారు. మరోవైపు ఎమ్మార్వో కార్యాలయంలో ప్రైవేట్ సిబ్బంది జోక్యం ఎక్కువగా ఉందన్న ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా ఎమ్మార్వో ప్రధాన లాగిన్‌కు సంబంధించిన దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారం వంటి అధికారిక ప్రక్రియల్లో ప్రైవేట్ వ్యక్తుల పాత్ర ఏమిటనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన కీలకమైన లాగిన్ వ్యవహారాల్లో అనధికార వ్యక్తుల ప్రమేయం ఉందా? ఉంటే వారి పాత్ర ఏమిటి? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయంలో ఫైళ్ల పరిష్కారం, వివిధ రెవెన్యూ సేవలకు సంబంధించి అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయంలో రహస్యంగా డబ్బుల వ్యవహారం నడుస్తోందన్న ఆరోపణలు నిజమా, కాదా అన్నది అధికారిక విచారణలో తేల్చాలని, ఆరోపణలు నిజమని నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఫైళ్ల సెటిల్‌మెంట్‌లో మధ్యవర్తులు, బ్రోకర్లు జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలపైనా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. దరఖాస్తు స్వీకరణ నుంచి ఫైల్ పరిష్కారం వరకు ప్రతి దశలో ఎవరు పరిశీలించారు, ఎవరు సిఫారసు చేశారు, ఏ అధికారి నిర్ణయం తీసుకున్నారు అనే వివరాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఫైళ్ల పరిష్కారంలో పూర్తి పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "ఎమ్మార్వో లాగిన్‌లోకి వచ్చిన ఫైళ్లు ఎక్కడికి వెళ్లాయి? కొన్ని దరఖాస్తులు ఎలా రిజెక్ట్ అయ్యాయి?" అంటూ పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లాగిన్‌లోకి వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఎన్ని తిరస్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఏ దరఖాస్తు ఎంతకాలంగా పెండింగ్‌లో ఉంది, ఏ కారణంతో తిరస్కరించారు, ఏ నిబంధనల ఆధారంగా నిర్ణయం తీసుకున్నారు అనే వివరాలను ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దరఖాస్తుల డిజిటల్ లాగ్‌లు, ఫైల్ నోట్‌లు, సంబంధిత ఆదేశాలు, పెండింగ్ వివరాలు, డిస్పోజల్ రికార్డులను నిబంధనల ప్రకారం ఆడిట్ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా వివాదాస్పద భూ వ్యవహారాలు, పట్టా సంబంధిత అంశాలు, ప్రభుత్వ భూములకు సంబంధించిన దరఖాస్తులపై ప్రత్యేక పరిశీలన చేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా హసన్‌పర్తి మండల పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, భూ రికార్డులు, అనుమతులు, వివాదాస్పద లావాదేవీలపై సర్వే నంబర్ల వారీగా సమగ్ర పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే పేదలు, రైతులు అధికారుల అందుబాటు లేకపోవడం, ఫైళ్ల పరిష్కారంలో జాప్యం వంటి కారణాలతో ఇబ్బందులు పడకుండా నిర్దిష్ట సమయాల్లో ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించాలని కోరుతున్నారు. అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయంలోనే ప్రజలు నిరాశకు గురయ్యే పరిస్థితి ఉండకూడదని అంటున్నారు. ఎమ్మార్వో పూజారి కిరణ్‌కుమార్ వ్యవహారశైలిపై కూడా కొందరు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలతో వ్యవహరించే తీరు, సమస్యల పరిష్కారంలో జాప్యం వంటి అంశాలపై ఫిర్యాదులు ఉంటే వాటిని ఉన్నతాధికారులు పరిశీలించాలని కోరుతున్నారు. అయితే ఆయనపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలు వాస్తవమా, కాదా అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది. సంబంధిత అధికారుల నుంచి వాస్తవాలను తెలుసుకుని నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సేవలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన కార్యాలయంపై వరుసగా ఆరోపణలు రావడం ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో అపనమ్మకానికి దారితీయకుండా ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. హసన్‌పర్తి మండల ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మార్వో కార్యాలయ పనితీరు, సమయపాలన, ప్రైవేట్ సిబ్బంది జోక్యం, ఫైళ్ల పరిష్కారం, మధ్యవర్తుల వ్యవహారం, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మార్వో లాగిన్‌లోని దరఖాస్తులు, ఫైల్ నోట్‌లు, డిజిటల్ లాగ్‌లు, పెండింగ్ ఫైళ్లు, పరిష్కరించిన ఫైళ్లు, తిరస్కరించిన దరఖాస్తుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే సంబంధిత వాస్తవాలను కూడా ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని కోరుతున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన రెవెన్యూ కార్యాలయంలో పారదర్శకత, సమయపాలన, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలి. పేదలు, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. కార్యాలయంపై వస్తున్న ఆరోపణలన్నింటిపై జిల్లా స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలను ప్రజల ముందుంచాలి అని హసన్‌పర్తి మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దర్గా బంధం చెరువులో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని కలిసి వినతిపత్రం అందజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు**



హన్మకొండ, అక్టోబర్ 1 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ పండుగ సద్దుల బతుకమ్మను దర్గా బంధం చెరువు కట్టపై అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కోరుతూ దర్గా సద్దుల బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం సాయంత్రం హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది దర్గా ప్రాంతంలో స్థానిక మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని, బతుకమ్మలను ఆడుకున్న అనంతరం దర్గా బంధం చెరువులో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా కొనసాగుతోందని కలెక్టర్‌కు వివరించారు. అయితే ప్రస్తుతం దర్గా బంధం చెరువులోని నీరు కలుషితంగా ఉండటంతో పాటు ఇటీవల జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా విగ్రహాల తయారీకి ఉపయోగించిన ఫ్రేములు, కర్రలు, ఇనుప రాడ్లు తదితర సామగ్రి, ఇతర వ్యర్థాలు చెరువు పరిసరాల్లోనే ఉన్నాయని తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు, చిన్నారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ముందుగానే చెరువు పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేసి, నిమజ్జన ప్రాంతంలో ఉన్న కర్రలు, ఇనుప రాడ్లు, ఫ్రేములు తదితర ప్రమాదకరమైన వస్తువులను తొలగించాలని కోరారు. అదేవిధంగా చెరువు మత్తడి వద్ద నీరు బయటకు వెళ్లకుండా తాత్కాలికంగా అడ్డుకట్ట ఏర్పాటు చేస్తే బతుకమ్మలు ఆడే ప్రాంగణానికి నీరు చేరి ఉత్సవాలకు అనుకూలంగా ఉంటుందని, ఈ దిశగా సంబంధిత అధికారులతో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ ఉత్సవ ప్రాంగణంలో పారిశుద్ధ్య చర్యలు, చెత్తాచెదారం తొలగింపు, నిమజ్జన ప్రాంతం శుభ్రత, మహిళలు సురక్షితంగా బతుకమ్మలను నిమజ్జనం చేసేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులు కోరారు. కమిటీ సభ్యుల వినతిని సానుకూలంగా స్వీకరించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టి సద్దుల బతుకమ్మ వేడుకలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా సద్దుల బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌లో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భూమి పూజ

**రూ.6 కోట్లతో భవన నిర్మాణ పనులకు శ్రీకారం**
**చుట్టిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్‌ఘన్‌పూర్, 1 అక్టోబర్ 2026(జై భీమ్ న్యూస్)**

నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమి పూజ నిర్వహించి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన ఉన్నత విద్యా అవకాశాలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నూతన డిగ్రీ కళాశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కళాశాల భవనం పూర్తయిన అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్‌తో పాటు పరిసర గ్రామాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేయడంలో ఈ కళాశాల కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉన్నత విద్య కోసం విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని, స్థానికంగానే నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని అన్నారు. కళాశాల భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి భూమి పూజ జరగడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు ఈ కళాశాల ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాలకు అవసరమైన మౌలిక వసతులను సమకూర్చడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించేలా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళాశాల అందుబాటులోకి రావడం వల్ల స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్య మరింత సులభతరం అవుతుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కళాశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు. నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ జరగడంతో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి మరో ముందడుగు పడినట్లయింది. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందేలా కళాశాల అభివృద్ధి చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డీఈ, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, నాయకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ టీచర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ కృష్ణవేణికి ఘన సన్మానం



**హన్మకొండ, 1 అక్టోబర్ 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆచార్య జానపా రెడ్డి కృష్ణవేణికి రోటరీ క్లబ్ వరంగల్ వారు బెస్ట్ టీచర్, నేషన్ బిల్డర్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఆమెను ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ఆచార్య జానపా రెడ్డి కృష్ణవేణి విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆమె తండ్రి దివంగత చక్రపాణి ఫిజిక్స్ డిగ్రీ లెక్చరర్‌గా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని, తండ్రి స్ఫూర్తితో కృష్ణవేణి కూడా విద్యారంగంలో సేవలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. తన తండ్రిని ఆదర్శంగా తీసుకున్న ఆచార్య కృష్ణవేణి కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలోనే బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, పీహెచ్‌డీ విద్యను పూర్తి చేశారు. 1997 డిసెంబర్ 10న తాళ్ల పద్మావతి కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె అనంతరం కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో ఆచార్యురాలిగా సేవలందిస్తున్నారు. బోధనా రంగంలో విశేష సేవలు అందిస్తూ బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, పీహెచ్‌డీ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. ఆమె పర్యవేక్షణలో ఇప్పటివరకు ఐదుగురు పరిశోధకులు పీహెచ్‌డీ పట్టాలు పొందగా, మరో నలుగురు పరిశోధనలు కొనసాగిస్తున్నారు. సుమారు 100 మందికి పైగా ఎం.ఫార్మసీ విద్యార్థులు ఆమె పర్యవేక్షణలో తమ విద్యను పూర్తి చేశారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో సుమారు 50 పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయని అధ్యాపకులు తెలిపారు. ఆచార్య కృష్ణవేణి పరిశోధనా రంగంలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారు. నానోటెక్నాలజీ ఫార్ములేషన్స్, నాసల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్, బక్కల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్ వంటి అంశాల్లో విస్తృతంగా పరిశోధనలు చేస్తూ సమాజానికి ఉపయోగపడే పరిశోధనలకు కృషి చేస్తున్నారు. అమెరికాలో సీవీ రామన్ ఫెలోషిప్‌ను పూర్తి చేసినట్లు అధ్యాపకులు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీలో గతంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా, హెల్త్ సెంటర్ ఇన్‌చార్జిగా కూడా ఆచార్య కృష్ణవేణి సేవలందించారు. ప్రస్తుతం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బెస్ట్ టీచర్, నేషన్ బిల్డర్ అవార్డులు అందుకున్న సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సీనియర్ ఆచార్యులు వై. నరసింహారెడ్డి, గాదె సమ్మయ్య, సునీత, ప్రియాంక, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య కృష్ణవేణిని సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి:**
**వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత**



**హన్మకొండ, 1 అక్టోబర్ 2026(జై భీమ్ న్యూస్)**

విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అన్నారు. పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్), హనుమకొండలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం'కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకునే పుస్తకాలను చదవాలని, సమాజం పట్ల బాధ్యతను పెంచుకోవాలని ఎన్. శ్వేత సూచించారు. సామాజిక మాధ్యమాలను కేవలం వినోదానికి పరిమితం చేయకుండా కొత్త విషయాలను తెలుసుకోవడానికి, తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే సేవా భావాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగవచ్చని అన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సమాజ సేవలో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. ఆపదలో ఉన్న వారి పట్ల సహానుభూతితో వ్యవహరిస్తూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఇసం నారాయణ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఒక అద్భుతమైన వేదిక అని అన్నారు. ఎన్ఎస్ఎస్‌లో చురుగ్గా పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, నాయకత్వ లక్షణాలు మరింత బలపడతాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, డాక్టర్ రామా రత్నమాల, డాక్టర్ వి. మమత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, అక్షరాస్యత పెంపొందించడం, సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. అరుణ, మై భారత్ హనుమకొండ జిల్లా అధికారి బి. సంజీవ్, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కేయూ ఇంగ్లీష్ విభాగ పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్

**హన్మకొండ, 1 అక్టోబర్ 2026(జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగ పరిశోధక విద్యార్థిని శ్రీ లక్ష్మి జాలకు డాక్టరేట్ లభించింది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. శ్రీ లక్ష్మి జాల "చేతన్ భగత్ రచనల్లో సాంస్కృతిక స్థానభ్రంశాలు మరియు సాంస్కృతిక సమ్మేళనం" అనే అంశంపై పరిశోధన చేశారు. ఇంగ్లీష్ విభాగ సహాయ ఆచార్యురాలు డాక్టర్ ఆర్. మేఘనా రావు పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం శ్రీ లక్ష్మి జాల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించిన శ్రీ లక్ష్మి జాలను కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు. విద్యా, పరిశోధనా రంగాల్లో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

**రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ సవాల్**
**రెండు కుటుంబాల ఆస్తులపై విచారణ జరపాలని డిమాండ్**
**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరిన కేటీఆర్**
**తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమన్న కేటీఆర్**
**ప్రభుత్వ హామీల అమలుపై ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం**

**హైదరాబాద్, అక్టోబర్ 1 (జై భీమ్ న్యూస్ ) :**

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

## నాగార్జున సూపర్ హిట్ క్లాసిక్ రొమాంటిక్ మూవీ 'గీతాంజలి' రీ-రిలీజ్ డేట్ ఫిక్స్

**నవంబర్ 13న థియేటర్లలోకి 'గీతాంజలి'**
**మెరుగైన క్వాలిటీ కోసం గతంలో వాయిదాపడిన చిత్రం**
**తెలుగు, తమిళ భాషల్లో 4ఖ వెర్షన్ రిలీజ్**

అక్కినేని నాగార్జున కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోయిన క్లాసిక్ రొమాంటిక్ డ్రామా 'గీతాంజలి' రీ-రిలీజ్‌కు తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని 4ఖ డిజిటల్ వెర్షన్‌లో నవంబర్ 13న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అన్నపూర్ణ స్టూడియోస్ అధికారికంగా ప్రకటించింది. గతంలో ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 28న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే, పిక్చర్, సౌండ్ క్వాలిటీని మరింత మెరుగుపరిచేందుకు అదనపు పునరుద్ధరణ పనులు అవసరం కావడంతో విడుదల వాయిదా పడింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్రబృందం ఇప్పుడు కొత్త తేదీతో స్పష్టత ఇచ్చింది. 1989లో విడుదలైన 'గీతాంజలి' అప్పట్లో ఓ సంచలనం. ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెలుగులో నేరుగా దర్శకత్వం వహించిన ఏకైక చిత్రం ఇదే కావడం విశేషం. నాగార్జున-గిరిజ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీతో పాటు ఇళయరాజా సంగీతం, పీసీ శ్రీరామ్ సినిమాటోగ్రఫీ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. దాదాపు 37 ఏళ్ల తర్వాత ఈ క్లాసిక్ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో 4ఖ టెక్నాలజీతో మళ్లీ పెద్ద తెరపైకి తీసుకురానున్నారు. శ్రీ పద్మిని సినిమాస్ ఈ చిత్రాన్ని పంపిణీ చేయనుంది.




## కష్టపడి చదివితేనే ఉద్యోగ సాధన సాధ్యం

**షార్ట్‌కట్ మార్గాలను నమ్మొద్దు.. మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి:**
**హనుమకొండ ఏసీపీ పి. నరసింహారావు**




**కాకతీయ యూనివర్సిటీ, అక్టోబర్ 1:**

కష్టపడి చదివి, పట్టుదలతో నిరంతరం సాధన చేస్తేనే ప్రభుత్వ ఉద్యోగాలను సాధించగలమని హనుమకొండ ఏసీపీ పి. నరసింహారావు అన్నారు. ఉద్యోగ సాధనకు ఎలాంటి షార్ట్‌కట్ మార్గాలు ఉండవని స్పష్టం చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సై (రా×), పోలీస్ కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ క్యాంపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ పి. నరసింహారావు మాట్లాడుతూ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసే మోసగాళ్ల పట్ల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగం సాధించాలంటే హార్డ్‌వర్క్, పట్టుదల, క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి అభ్యర్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా చదువుతూ ముందుకు సాగాలని సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షల్లో విజయానికి క్రమబద్ధమైన ప్రిపరేషన్‌తో పాటు సమయపాలన, మాక్ టెస్టులు, గత ప్రశ్నపత్రాల సాధన ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ నిరంతర సాధన, కృషితోనే నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించగలమని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్ ద్వారా విద్యార్థులకు నిరంతరం అవగాహన, మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి అంబేద్కర్ స్టడీస్ సెంటర్ జాయింట్ డైరెక్టర్ పుల్లా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కోచింగ్ క్యాంపు నిర్వాహకులు, విద్యార్థులు, ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.